

బీసీసీ కార్యవర్గం ఏర్పాటు

కామారెడ్డి టౌన్, జూలై 13(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీసీ నూతన కార్యవర్గంను ఆదివారం ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా చిటిమెల్లి ప్రేమ్‌కుమార్, గోనెల్ల జగన్నాథం, అధ్యక్షుడిగా పారునంది ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుబ్బాక ప్రసాద్, ఉప ప్రధాన కార్యదర్శి తోట ప్రవీణ్‌కుమార్, కోశాధికారి హనుమండ్ల వెంకట రాజు, సలహాదారులుగా అన్నారపు వెంకట్‌రెడ్డి, మోతె సంతోష్‌రెడ్డి, కుప్ప రాము, కానుగంటి శ్రీధర్‌రావు, సుతారి రాజు, తోట వంశీకృష్ణ, పిట్ల వేణుగోపాల్‌లతో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.

నాన్ మైనారిటీ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతుల్లో ఒక్కొక్కటి చొప్పున నాలుగు బీసీ కేటగిరి నాన్ మైనారిటీ సీట్లు ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ రఫాక్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా 9వ తరగతిలో రెండు సీట్లు ఎస్సీ, ఓసీ కేటగిరిలో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత గల విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొదట వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు వివరాల కోసం 73311 70815, 73968 90255 నెంబర్లకు సంప్రదించాలని వివరించారు.

నిజాంసాగర్‌కు జాడ లేని వరద



నిజాంసాగర్‌లో ప్రస్తుత నీటి మట్టం

- ఆందోళనలో రైతాంగం
- 4.713 టీఎంసీలకే పరిమితమైన సాగర్ నీటి నిల్వ

నిజాంసాగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఉభయ జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వరద నీరు జాడలేదు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా వర్షాలు సక్రమంగా కురియక ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు రావడం లేదు. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలు తగ్గుతునే ఉన్నాయి తప్ప నీటి నిల్వలు పెరగటం లేదు. దీంతో ప్రాజెక్టును నమ్ముకున్న రైతాంగం ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది వర్షాకాలంలో 1,35,000 ఎకరాల్లో వారి పైరు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం 1405 అడుగులకు గాను 1391.48 అడుగుల నీటి సామర్థ్యం కలిగి ఉంది. 17.802 టీఎంసీలకు గాను 4.713 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ప్రధాన కాలువ లోనికి 96 క్యూసెక్కుల నీరు వెళుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్ముకున్న రైతులకు ఈ ఏడాది నిరాశేనని వాపోతున్నారు.



దోమకొండలో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

బీసీలకు రాజకీయంగా ప్రాముఖ్యత ఇచ్చేందుకే 42 శాతం రిజర్వేషన్లు

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

దోమకొండ, జూలై 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యధికంగా జనాభా కలిగిన వెనుకబడిన తరగతుల కులాలకు రాజకీయంగా ప్రాముఖ్యత ఇచ్చేందుకే రేవంత్‌రెడ్డి సర్కార్ 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోని విజయపాల శీతలీకరణ కేంద్రాన్ని పునఃప్రారంభించి మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో బీసీ రిజర్వేషన్ ఆర్డినెన్స్ ప్రభుత్వం జారీ చేసిందన్నారు. దీనిపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు రిజర్వేషన్లను వక్రీకరిస్తూ మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

భిక్కనూరు: ఆకు పచ్చని తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలంలోని భాగిర్తిపల్లి గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా షబ్బీర్‌అలీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సకాలంలో కురువాలన్న, భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలన్నా ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీంరెడ్డి, డివిజనల్ అటవీ అధికారి పీవీ రామకృష్ణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్, సెక్షన్ అధికారులు ప్రమీల, ముబాషీర్ అలీ, అధికారులు సయ్యద్ బాబా, గోపాల్, సురేష్, మహేష్, బాల్‌రాజు, నాయకులు, గ్రామ స్థులు, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



బోనాలను ఊరేగిస్తున్న మున్నూరుకాపు సంఘ సభ్యులు

జిల్లా కేంద్రంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

కామారెడ్డి టౌన్, జూలై 14(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఆదివారం బోనాల ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మున్నూరుకాపు మీదిగడ్డ, హరిజనవాడలోని పలు కాలనీల తదితర వార్డుల ప్రజలు వీక్లి మార్కెట్‌లోని మైసమ్మ, ముత్యాలమ్మ, పోచమ్మలకు, గడిమైసమ్మకు, కొత్త బస్టాండ్ సమీపంలో గల మైసమ్మకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని, రైతన్నలు సుఖసంతోషాలతో పాడిపంటలు పండించాలని, పిల్లపాపలు సుఖసంతోషాలతో ఏ అనారోగ్యాలు లేకుండా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మవారుల ఆశీస్సులతో ఈ ఏడాది అన్ని మంచిపనులు జరగాలని కోరుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల వేణుగోపాల్, రాజేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి గిరిజన గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశీలించి కిచెన్, స్టోర్ రూమ్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి పెడుతున్న భోజనం నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజితరెడ్డి పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని నల్లమడుగులో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదివారం ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఆయన గ్రామంలో పర్యటించి ఇటీవల మృతి చెందిన బాధితుల ఇంటికి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించారు.వారిని ప్రభుత్వం నుంచి ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తానని గ్రామస్థులకు మాట ఇచ్చారు.

NATIONAL FOOD SECURITY CARDS
Government of Telangana
Department of Consumer Affairs, Food & Civil Supplies

త్వరలో.. కొత్త రేషన్ కార్డులు!



- నేడు అధికారికంగా ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- జిల్లాలో 15,868 కొత్త రేషన్‌కార్డులు
- కొత్తగా పేర్లు నమోదు చేసుకున్న వారు 52,236 మంది
- సెప్టెంబరు నుంచి బియ్యం పంపిణీ
- ప్రస్తుతం జిల్లాలో 2.53 లక్షల రేషన్‌కార్డులు



కామారెడ్డి, జూలై 13(ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్‌కార్డుల కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు రాష్ట్ర ప్రభుత్వం తెరదింపనుంది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టకేలకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. కామారెడ్డి జిల్లాలో కూడా అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులతో కలిసి అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులను త్వరలో అందజేయనున్నారు. జిల్లాలో కొత్తగా 15,868 రేషన్‌కార్డులకు మోక్షం లభించనుంది. త్వరలోనే నూతనంగా మంజూరైన వారికి రేషన్‌కార్డులు అందజేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. కొత్త రేషన్‌కార్డులతో పాటు ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో 52,236 మంది కొత్తగా పేర్లు నమోదు చేసుకున్నారు. వీరందరికీ సెప్టెంబరు నుంచి బియ్యం పంపిణీ చేయనున్నారు.

జిల్లాలో 2.53 లక్షల రేషన్‌కార్డులు

కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజక వర్గాల పరిధిలో మొత్తం 578 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రత కార్డులు 2,34,730 ఉండగా, అంత్యోదయ ఆహార భద్రత కార్డులు 17,664, అన్నపూర్ణ కార్డులు 901 ఉన్నాయి. ఈ కార్డులకు గాను ప్రతీ నెల 4,700 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. ఆహారభద్రత కింద ఒక్కో వ్యక్తికి ఆరు కిలోల చొప్పున అంత్యోదయ కార్డుదారులకు 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుదారులకు 10 కిలోలు చొప్పున సరఫరా చేస్తున్నారు.

కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు 15,268

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో కొత్తగా 15,268 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. కొత్త రేషన్‌కార్డుల కోసం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా దరఖాస్తులు స్వీకరించింది. ఇందులో పెద్ద మొత్తంలోనే దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించి అర్హులైన వారిని గుర్తించారు. ఇలా జిల్లాలో 15,868 కొత్త రేషన్‌కార్డులకు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోను జిల్లాలో 6 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులను అందించారు. సుమారు 7 సంవత్సరాలుగా కొత్తకార్డుల కోసం పేదలు నిరీక్షిస్తు వచ్చారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అర్హులైన వారందరికీ త్వరలో కార్డులను అందజేయనున్నారు.

పాత కార్డుల్లో కొత్తగా చేరిన 52,236 మంది

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలనలో నూతనంగా రేషన్ కార్డులతో పాటు పాత రేషన్‌కార్డులకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు, పేర్లు ఇతర వాటి కోసం మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీంతో ఆ రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవడంతో 52,236 మందిని పాత కార్డుల్లోకి పేర్లు జత కావడంతో వారందరికీ లబ్ధి చేకూరనుంది. వీరితో పాటు నూతనంగా దరఖాస్తులు చేసుకున్న నిరుపేదల ప్రజలకు రేషన్‌కార్డులను అందజేయనున్నారు. దీంతో వీరందరికి సెప్టెంబరు నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం

(మిగతా 8వ పేజీలో)

కన్నుల పండువగా శ్రీవారి కల్యాణం



టీటీడీలో శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

బీర్కూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో ఆదివారం శ్రవణ నక్షత్రం సందర్భంగా లక్ష్మి గోదాదేవి సమేతంగా శ్రీవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శ్రీవారి కళ్యాణం నిర్వహించగా భక్తులు చూసి తరించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారు. ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భోగవల్లి అప్పారావు, నర్సరాజు, హన్మంతరావు, ఉప్పలపాటి సత్యనారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు నంద కిషోర్, అభిషేక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సిద్ధరామేశ్వరనగర్‌లో భజన చేస్తున్న దృశ్యం

హనుమాన్ ఆలయంలో భజన కార్యక్రమం

భిక్కనూరు, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామ హనుమాన్ ఆలయంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజామున వరకు భజన మండలి ఆధ్వర్యంలో పెద్దఎత్తున భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ భజనమండలి సభ్యులు భక్తిపాటలు పాడుతూ ఈ భజన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ భజనమండలి శ్రీనివాస్, సిద్దాగౌడ్, బత్తుల నాగులు, కూచన్ కృష్ణ, బోయిని సిద్దరాములు, బోయిని ప్రసాద్, బోయిని బలరాం, నార్సింపేట లింగం, సల్మెడ నర్సింలు, సత్యనారాయణ, రాజంపేట యాదగిరి, అనిల్, సభ్యులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల్లో నాణ్యత కరువు

- ఇష్టారాజ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్‌హోంల నిర్వహణ
- నిల్వ చేసిన మాంసం, పదార్థాలతో వంటకాలు
- ఇటీవల రాష్ట్రస్థాయి ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారుల పరిశీలనలో బయటపడ్డ నిల్వ పదార్థాలు
- పలు హోటళ్లు, రెస్టారెంట్లకు జరిమానా
- జిల్లాలో మునిసిపల్, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు నిల్.. చేసినా తూతూ మంత్రంగానే

కామారెడ్డి టౌన్, జూలై 13(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్‌హోంల, ఐస్‌క్రీం పార్లర్‌లతో పాటు అన్ని తినుబండరాల దుకాణాలు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. నిల్వచేసిన పదార్థాలతో, సమయం మించిపోయిన, కల్తీ నూనెలతో వంటకాలు చేస్తూ నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారనే ఆరోపణలు వినిస్తున్నాయి. చాలా చోట్ల హోటళ్లు, రెస్టారెంట్ల వంట గదులు కంపు కొడుతున్నాయి. దీర్ఘకాలికంగా జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారులు గాని, మున్సిపల్ అధికారులు గాని కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటి వరకు ఫిర్యాదు రాగానే తూతూ మంత్రంగా తనిఖీల పేరుతో అప్పుడప్పుడు ఫుడ్‌సేఫ్టీ అధికారులు చుట్టం చూపులా వచ్చి వెళుతూ శాంపిళ్ల సేకరణతోనే సరిపెడుతుండడంతో వ్యాపారుల నిర్లక్ష్యం మితిమీరిపోతుందని సమాచారం. హోటళ్లు, బార్, ఫ్యామిలీ రెస్టారెంట్లు, ఫుట్‌పాత్ తినుబండరాల వ్యాపారాలు తమకు నచ్చిన విధంగా ప్రవర్తిస్తూ ప్రజల ఆరోగ్యానికి ఎసరు తెస్తున్నారు. కొన్ని చోట్ల నిల్వ ఉంచిన మాంసాన్ని విక్రయిస్తూ, సమయం మించిపోయిన కూల్‌డ్రింక్, రోజుల తరబడి నిల్వ ఉంచిన పదార్థాలతో వంటకాలు చేస్తుండడంతో ప్రజల ఆరోగ్యం క్షీణిస్తోంది. జిల్లా అధికారుల పనితీరును ఎండగడుతూ ఇటీవల రాష్ట్ర ఫుడ్‌సేఫ్టీ అధికారులు సదాశివనగర్, కామారెడ్డి మున్సిపల్ పరిధిలో జరిపిన దాడుల్లో కుళ్లిన, నిల్వ ఉంచిన మాంసాన్ని, ఎక్స్‌పైర్ డేట్ వస్తువులను గుర్తించి నిర్వాహకులకు భారీ జరిమానాలు విధించారు.

నాణ్యతా ప్రమాణాలకు మంగళం

రెస్టారెంట్లు, హోటళ్ల ఐస్‌క్రీం పార్లర్‌లు, స్వీట్ హోంలు, బార్‌లు, ఫాస్ట్‌ఫుడ్, బేకరి, మిర్చి, గప్‌చుప్ బండ్ల వరకు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. రెస్టారెంట్లు, హోటళ్ల వంట గదులు కంపుకొడుతున్నాయి. రోజంతా వినియోగించిన నూనె చల్లారిన తర్వాత తిరిగి వాడరాదనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. పలు మిర్చి దుకాణాలు, పలు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకుల తీరుతో ఆరోగ్యం దెబ్బ తింటుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇక మటన్,చికెన్ అమ్మకం సమయంలో జీవాలు ఆరోగ్యవంతంగా ఉన్నాయా లేదా అని పశు సంవర్ధక శాఖ వైద్యులు పరిశీలించిన తర్వాతనే అమ్మకాలు జరపాలి. కానీ పలువురు అవేమీ పట్టించుకోకుండా ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో ఆటలు ఆడుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో 450 వరకు హోటల్‌లు, రెస్టారెంట్ అండ్ బార్‌లు, బేకరీలు 60, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు 150, టిఫిన్ సెంటర్లు 520 వరకు ఉన్నాయి. ఇందులో అధిక మొత్తంలో నిర్వాహకులు ఎక్కడ పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలకు మంగళం పాడుతూ తినుబండరాలు విక్రయాలు చేసి ప్రజల ప్రాణాలతో చెలాగాటం ఆడుతున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత నెల 10న రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు సదాశివనగర్ మండలంలోని పోసానిపేట గ్రామంలో అపరిశుభ్ర వాతావరణంలో శనగ, రాగి, జొన్నపిండి ప్రాసెస్ చేయడం, పిండి వస్తువులపై ఈగలు, పెస్ట్ కంట్రోల్ వాడకపోవడంతో కేసులు నమోదు చేశారు. అలాగే కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండు హోటళ్లలో ఉడికిన వంటకాలు, నిల్వ చేసిన దుర్వాసనతో కూడిన మాంసాన్ని గుర్తించారు. కాలం చెల్లిన పదార్థాలు తదితర వాటిని గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేశారు.



ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మాంసం పదార్థాలు

(మిగతా 8వ పేజీలో)



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చేలా కాంగ్రెస్ పాలన

- కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల భాగయ్య

సదాశివనగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే విధంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల భాగయ్య అన్నారు. ఆదివారం సదాశివనగర్ మండలకేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని ఆనాడు ఇచ్చిన మాట నేరవేర్చుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలన చేస్తున్న ముఖ్యమంతి రేవంత్ రెడ్డి సబ్బండ కులాల అభ్యున్నతేధ్యేయంగా పరిపాలన చేస్తున్నారన్నారు. అదేవిధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఇదొక చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. దళిత సామాజిక వర్గానికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించడం, ప్రభుత్వ ఏర్పడిన నాటి నుండి లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేయడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వసతులు అందించే విధంగా విద్యార్థులంతా గురుకులాల్లో ఒకే కులంగా ఏండే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయడం, పేద, మధ్య తరగతి కుటుంబాలకు రేషన్‌కార్డుల పంపిణీ ప్రక్రియ ఇలాఎన్నో హామీలను నెరవేరుస్తూ ప్రజాపరిపాలన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రాన్ను స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అధిక సీట్లు గెలిచి విజయఢంకా మోగిస్తుందని దీమా వ్యం చేశారు.



గ్రామంలో పరిసరాలను పరిశీలిస్తున్న వైద్య బృందం

కిసాన్‌నగర్‌లో వైద్య శిబిరం

మాచారెడ్డి, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని భవానిపేట గ్రామపరిధిలోని కిసాన్‌నగర్‌లో మాచారెడ్డి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యుడు ఆదర్శ్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యుడు మాట్లాడుతూ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి నిల్వ ఉన్న నీటిని పారబోసి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డెంగీ, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని, ఎల్లప్పుడు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ మేరకు కానీలోని వారందరికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి వైద్య సిబ్బంది సుశీల, గీత, అరుణ, శ్రీకాంత్, సుమలత, పద్మ, ఆశాలు ఇందిరా, లతా, వసంత, తదితరులు పాల్గొన్నారు.

మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

బాన్సువాడ టౌన్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న బాన్సువాడ పట్టణంలో నిర్వహించబోయే మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల సంఘం నాయకుడు అయ్యాల సంతోష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమ్మేళనానికి కార్మిక శాఖ, ఉపాధి, మైనింగ్ శాఖామాత్యులు వివేక్ వెంకట్‌స్వామి విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మాలలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల భవనాల కూల్చివేత


పాఠశాల గదులను జేసీబీతో కూల్చివేస్తున్న దృశ్యం

వేల్పూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం కుకునూర్ గ్రామంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు చెందిన కొన్నితరగతి గదుల భవనాలను ఆదివారం కూల్చివేశారు. గత కొన్నేళ్ల క్రితం నిర్మించిన ఈ భవనాలు ప్రస్తుతం శిథిలావస్థకు కూలిడానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో తరగతి గదుల స్లాబ్‌ల పైకప్పు నుంచి పెచ్చు లూడుతుండడం, గోడలు బీటలు వారాయి. దీంతో ఆ గదులలో విద్యార్థులకు విద్యాబోధన చేయడం ఇబ్బందికరంగా ఉండడమే కాకుండా ఎప్పుడు కూలిపోతుందోనని భయాందోళన ఉపాధ్యాయులు, విద్యార్థులలో నెలకొంది. ఈ శిథిలావస్థకు చేరిన తరగతి గదుల భవనాలు కూల్చివేత కోసం గతంలో అనుమతి ఇవ్వాలన్నది పలుమార్లు ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికి ఎవరు పట్టించుకోలేదని తెలిపారు. కాగా ఈ విద్యా సంవత్సరంలో శిథిలావస్థకు చేరిన గదులలో విద్యబోధన చేయడం కష్టతరంగా ఉందని, పిల్లలు భయాందోళనకు గురవుతున్నారని హెచ్‌ఎంలు హరిచరణ్, హరిప్రసాద్‌లతో పాటు ఉపాధ్యాయులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. దీంతో ఆయన జడ్పీ అధికారులతో మాట్లాడి శిథిలావస్థలో ఉన్న భవనాల కూల్చివేతకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇప్పించడంతో పాటు కూల్చివేతకు వినియోగించే జేసీబీ, కూలీల ఖర్చులను కూడా తామే భరిస్తానని చెప్పారని ఉపాధ్యాయులు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఆదివారం జేసీబీతో శిథిలావస్థక చేరుకున్న తరగతి గదుల భవనాలను కూల్చివేశారు. కూల్చివేతకు అనుమతి ఇవ్వడంతో పాటు జేసీబీ ఖర్చులను ఇచ్చిన మానాల మోహన్‌రెడ్డికి ఉపాధ్యాయులు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత


చెక్కు అందజేస్తున్న దృశ్యం

మాక్లూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేణు కిషన్‌నగర్ తాండాకు చెందిన తేజావత్ పులిబాయి రూ. 48వేలు, హరిలాస్‌కు రూ. 60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం బీజేవైఎం మండల అధ్యక్షుడు రాథోడ్ రాజశేఖర్ అందజేశారు. సకాలంలో చెక్కులు అందేలా ప్రయత్నం చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ముప్కాల్ : ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ ముప్కాల్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, దేవగౌడ్, చిన్నారెడ్డి, హమీద్, రాజు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ : వేల్పూర్ మండలం జాన్కంపేట్ గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పేద వర్గాలకు చెందినవారు అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న చికిత్స ఖర్చుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం గొప్ప వరంలాంటిదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆర్థిక సహాయానికి కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలకు లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సౌడ శ్రీనివాస్, జేమ్స్ గంగారెడ్డి, జీజీ గంగారెడ్డి, రంగు కిషోర్‌గౌడ్, శెట్టి వినోద్, సోమ ప్రభాకర్, గాదెపల్లి నర్సారెడ్డి, సౌడ జయరాజ్, సత్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని హాసాకొత్తూర్ గ్రామానికి చెందిన ఆరుమంది బాధితులకు మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పడిగెల ప్రవీన్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన అబ్దుల్ కాసీఫ్‌కు 23 వేలు, పెద్ది ప్రవళికకు 24 వేలు, మోదిని సుజాతకు 18 వేల500, కృష్ణ చైతన్యకు 18 వేలు, సుంకెట రుచితకు 60 వేలు, గుండ జ్యోతికి 26 వేలు బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కృషితో చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధితకుటుంబాల సభ్యులు సునీల్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు రేవతి గంగాధర్, కాంగ్రెస్ నాయకులు మోహన్ నాయక్, మోదిని శ్రీధర్, గోపిడి లింగారెడ్డి, తోగేటి మోహన్, కుందేటి శ్రీనివాస్, లక్ష్మణ్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

రోడ్డుప్రమాదంలో ఒకరి మృతి

- ఆగిఉన్న కంటేనర్‌ను ఢీకొన్న మరో కంటేనర్
- క్లీనర్ మృతి


ధ్వసంమైన కంటేనర్

డిచ్‌పల్లి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి 44వ జాతీయ రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చెన్నై నుంచి గురుగ్రామ్ వెళ్తున్న కంటెనర్ వాహనం డిచ్‌పల్లి వద్ద ఆగి వున్న కంటెనర్ వాహనంను ఢీకొట్టింది. ఈ ఘటనలో క్లీనర్ దేవేందర్ సింగ్ (40) కంటైనర్‌పై నుంచి కింద పడగా దాని చక్రాల కింద నలిగి అక్కడిక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం 11గంటల సమయంలో ద్విచక్రవాహనాల లోడుతో వెళ్తున్న కంటెనర్ అడ్డం పగలడంతో డ్రైవర్ ఓంప్రకాశ్ వాహనం ను డిచ్‌పల్లి వంతెన వద్ద నిలిపి పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలో వెనుక నుంచి వచ్చిన మరో కంటెనర్ ఈ వాహనం ను ఢీకొనడంతో ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. కానీ కింద పడిన క్లీనర్ పై నుంచి లారీ వెళ్లడంతో క్లీనర్ మృతి చెందాడు. రోడ్డు ప్రమాదం కావడంతో భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జాం ఏర్పాడింది. డిచ్‌పల్లి పోలీసులు ఘటన స్థలికి చేరుకొని ట్రాఫిక్ ను క్లియర్‌చేశారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి ఆస్పత్రికి తరించినట్లు ఎస్సై షరీఫ్ పేర్కొన్నారు.


మృతిచెందిన క్లీనర్

విద్యుత్ సిబ్బందిపై దాడి.. ఒకరిపై కేసు

ఎడపల్లి, జులై13(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మంగల్‌పాడ్ గ్రామంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న విద్యుత్ సిబ్బందిపై మంగల్‌పాడ్ గ్రామానికి చెందిన అఖిల్ రెడ్డి అనే వ్యక్తి దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యుత్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం రెండవ శనివారం మరమ్మతుల దృష్ట్యా మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు మంగల్‌పాడ్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ముందు రోజు సమాచారం అందించి మరమ్మతులు చేశారు. మరమ్మతులు చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన అఖిల్‌రెడ్డి అనే వ్యక్తి సబ్‌స్టేషన్‌కు తాగి వచ్చి విద్యుత్ సరఫరా ఎందుకు ఇవ్వడం లేదంటూ, ఎవడు చేయమన్నాడంటూ విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్న సిబ్బందిపై బూతు మాటలతో తిడుతూ పక్కనే ఉన్న వస్తువులతో దాడి చేశాడన్నారు.

అతని విద్యుత్ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినా ఆగకపోగా అడ్డుకున్న లైన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ, లైన్‌మెన్ బాలరాజు, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు గోవింద్ రాథోడ్, జగదీష్‌లపై దాడి చేశాడన్నారు. దాదాపు గంటపాటు విద్యుత్ మరమ్మతులు చేయకుండా అడ్డుకుని విద్యుత్ సిబ్బందిపై దాడి చేశాడని తెలిపారు. దాడి చేసిన అఖిల్ రెడ్డిపై ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో లైన్ ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణ ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతనిపై కేసు నమోదు చేశారు.

ఘనంగా బోనాల పండుగ

- పాల్గొన్న వ్యవసాయ సలహాదారు
- ప్రత్యేక పూజలు


బోనమెత్తుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


ఆలూర్ శివారులో వనభోజనాలు చేస్తున్న దృశ్యం

రుద్రూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండలంలోని అంబం(ఆర్), రుద్రూరు తదితర గ్రామాలలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. రుద్రూరులో నిర్వహించిన బోనాల పండుగలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బోనమెత్తుకుని గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెర్కిట్ : ఆర్మూర్ పట్టణంలో ఊర పండుగ సందర్భంగా ఆదివారం భక్తులు నల్ల పోచమ్మ గుడి వద్ద నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు బాగా కురిసి పాడి పంటలు పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని నల్ల పోచమ్మ ముత్యాలమ్మ, పెద్దమ్మ దేవతలకు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సర్వసమాజ్ ఆధ్వర్యంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేశారు. కుటుంబ సభ్యులందరూ కలిసి వన భోజనాలు చేసి ఆనందంగా గడిపారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి, పెర్కిట్ నల్ల పోచమ్మ ఆలయాల వద్ద భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని మొక్కులు తీర్చుకున్నారు.

డొంకేశ్వర్ : వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు ప్రజలు చల్లగా ఉండాలని కోరుకుంటూ డొంకేశ్వర్ మండలం సిర్పూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గంగ నీళ్లతో గ్రామ దేవతలకు జాలాభిషేకం నిర్వహించారు. గోదావరి నుంచి గంగాజలాలను తీసుకువచ్చి వల గొడుగులతో డప్పు వాయిద్యాలు, మంగళహారతులతో ప్రధాన వీదుల గుండా ఊరేగింపుగ నిర్వహించి. గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. గంగనీళ్ల కార్యక్రమం ప్రతీ ఏడు ఏకాదశి పండగ అయిన మొదటి ఆదివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు ప్రదీప్ రెడ్డి, నర్సయ్య, గోపి, చేపూర్, ప్రదీప్, ఆనందం, రాజన్న పాల్గొన్నారు.

ఆలూర్ : ఆలూర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఆదివారం ప్రజలు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. అనంతరం వివిధ గ్రామాలలో వనభోజనాలకు వెళ్లారు.

వర్ని : మండలంలో ఆదివారం వివిధ గ్రామాల్లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలు ఎత్తి గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. వడ్డేపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆలయంలో సతీసమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ బాలరాజు, భీమా శంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. మండలంలో ఆదివారం వివిధ గ్రామాల్లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలుఎత్తి గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకున్నారు. వడ్డేపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆలయంలో సతీసమేతంగా మొక్కులు తీర్చుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ బాలరాజు, భీమా శంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

ముప్కాల్ : ముప్కాల్ మండలంలోని ఆయా గ్రామాలలో గ్రామ దేవతలకు ఆదివారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో, మంగళహారతులతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పిల్ల పాపలతో, పాడి పంటలతో చల్లగా చూసుకొమ్మని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వనబోజనాలు జరుపుకున్నారు.

రెంజల్ : మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఉదయం నుండి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆషాడ మాసం సందర్భంగా బోనాల పండుగ నిర్వహించారు. తొలి ఆషాడ మాసం కావడంతో వన భోజనాలకు తరలివెళ్లారు. ప్రకృతిని ఆస్వాదిస్తూ వన భోజనాలను నిర్వహించారు. పాడిపంట చల్లగా ఉండాలని అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏటా ఆషాడ మాసం తొలి బోనంతో పండుగను ప్రారంభించుకుని సుఖసంతోషాలతో ప్రకృతి ఆస్వాదిస్తూ పండుగను జరుపుకుంటారు.

బోధన్‌రూరల్ : సాలూర మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి బోనాలతో ఊరేగింపుగా అమ్మవార్ల ఆలయాలకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒడిబియ్యం నింపి మొక్కులు తీర్చుకున్నారు. పాడిపంటలు చల్లగా ఉండాలని, వర్షాలు సకాలంలో కురువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

నవీపేట : మండల కేంద్రంలో ఆదివారం కౌండిన్య గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని స్థానిక రేణుకా మాత ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడిపంటలు చల్లగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు.


సిర్పూర్‌లో జలాభిషేకం నిర్వహిస్తున్న వీడీసీ సభ్యులు

అసైన్డ్‌భూమిలో మొరంతో చదును


మొరంతో చదును చేపట్టిన దృశ్యం

నవీపేట,జూలై13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దర్యాపూర్ శివారులో ఉన్న అసైన్డ్ భూమిలో ఇటీవల కొందరు మొరంతో చదును పనులు చేపట్టారు. దర్యాపూర్ శివారులోని 42సర్వే నెంబర్‌లో ఉన్న అసైన్డ్ భూమిని 1969 సంవత్సరంలో సుమారు 3.26 ఎకరాల భూమిని పలువురికి పంపిణీ చేశారు. ఇందులో ఈ పాటికే కొంత భూమిలో షెడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఇటీవల 42ఏ సర్వే నెంబర్ గల సుమారు 30గుంటల భూమి కోర్టు వివాదంలో ఉండగా ఇరు పక్షాలకు చెందిన వారు రాజీకి వచ్చినట్లు తెలిసింది. సంబంధిత భూమిలో ఇటీవల మొరం చదును పనులు చేపట్టడంతో పాటు సిమెంట్ దిమ్మెలను సైతం ఏర్పాటు చేశారు. దీనికి తోడు పక్కనే ఉన్న దర్యాపూర్ చెరువు వెళ్లే ఉప కాలువ సరిహద్దును సైతం ఆక్రమణకు గురైందని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ విషయంపై తగిన విచారణ జరిపించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ వెంకట రమణను వివరణ కోరగా దర్యాపూర్ శివారులోని 42ఏ సర్వే నెంబర్ భూమిలో మొరంతో చదును పనులు చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని వెంటనే సంబంధిత పనులను నిలిపివేయడం జరుగుతుందని తహసీల్దార్ పేర్కొన్నారు.

చర్చి ఆవరణలో శ్రమదానం

ఆర్మూర్‌రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని సీయోను సహవాసం ప్రార్థన మందిరంలో ఆదివారం ఆర్మూర్ మహాత్మ స్వచ్చంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్చ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్చంద సేవా సంస్థ సభ్యులు చర్చి ఆవరణలో చెత్త చెదారం, పిచ్చిమొక్కలు తొలగించి ముళ్ల పొదలను తీసివేశారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతీ ఆదివారం ఆర్మూర్ పట్టణంలోని ఆలయాలు, చర్చిలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద శ్రమదానం నిర్వహిస్తున్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో స్వచ్చంద సంస్థ సభ్యులు గణేష్, నూలక ఆదిత్య, సుంకె నిషాంత్, ప్రశాంత్, మధుసుదన్, కృషి వర్ధన్, చర్చి సభ్యులు సదానంద్, కృపానందం, సాయన్న, ప్రభుదాస్, తదితరులు పాల్గొన్నారు.

బంజారా మండల కమిటీ ఎన్నిక

డొంకేశ్వర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): డొంకేశ్వర్ మండల ఆల్ ఇండియా బంజారా సేవా సంఘంను ఏకగ్రీవగా ఎన్నుకున్నారు. దత్తాపూర్ గ్రామంలోని జగదాంబ మాత సేవాలాల్ మహారాజ్ మందిరంలో సమవేశమై వివిధ అంశాలపై చర్చించి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భుక్య భీమ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ముడ్ జగదీష్, క్యాషియర్ ముడ్ రాము, ఉపాధ్యక్షుడు ముడ్ గణేష్, సంయుక్త కార్యదర్శి చిరంజీవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భీమ్‌నాయక్ మాట్లాడుతూ బంజారా అభివృద్ధికి తమ వంతుగా పాటుపడుతానని అన్నారు. కార్యక్రమంలో సుమన్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఆర్మూర్ రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయ ప్రాంగణంలో గ్రీన్ చాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటి సభ్యులు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని గ్రీన్ చాలెంజ్ కార్యక్రమంలో లక్ష్యాలను ముందుకుచుని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి మరో ముగ్గురికి చాలెంజ్ చేసి మొక్కలు నాటేలా ప్రోత్సహించాలని ఆలయ కమిటి చైర్మన్ రేగుల్ల సత్యనారాయణ, డైరెక్టర్ దొండి రమణ అన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు అభినవ్, బోజన్న, నారాయణరెడ్డి, నవీన్, భరత్, గోపి, ఏకే రెడ్డి పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఆలయ కమిటీ సభ్యులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లపై హర్షం

మాక్లూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రాష్ట్ర క్యాబినేట్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మాక్లూర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్, వినయ్‌కుమార్ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ సింగిల్ విండో చైర్మన్ అశోక్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, నాయకులు గంగాధర్‌గౌడ్, రవి, దయాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో చిరుత సంచారం

- భయాందోళనలో నాగారం బీడీవర్కర్స్ కాలనీవాసులు


అటవీప్రాంతంలో పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

సుభాష్‌నగర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : నిజామాబాద్ నగరంలో చిరుత సంచారం కలకలం రేపింది. ఆదివారం సాయంత్రం నగర శివారు ప్రాంతమైన నాగారంలోని బీడీ వర్కర్స్ కాలనీలో చిరుత సంచరిస్తుండగా స్థానికులు చూసి భయాందోళనకు గురయ్యారు. చిరుతను చూసిన స్థానికులు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్టు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి కావడంతో భారీ టార్చ్‌లైట్లతో చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఉత్తర మండల ఫారెస్ట్ అధికారి సంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో చిరుత కోసం గాలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు ఎవరూ భయాందోళనకు గురికావద్దని తెలిపారు.

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి


మంత్రి లక్ష్మణ్‌ను కలిసిన వినయ్‌రెడ్డి

ఆర్మూర్ రూరల్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు ఆదివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి వినతిప్రతం అందజేశారు. హైదరాబాద్‌లో మంత్రి లక్ష్మణ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వినయ్ రెడ్డి నియోజవర్గంలోని వివిధ సమస్యలను విన్నవించగా సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామి ఇచ్చారు.

సీఎంను కలిసిన కాంగ్రెస్ నాయకులు..

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర ఖనిజాభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర జితేందర్‌రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జితేందర్‌రెడ్డి కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

తాడ్వాయి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకొని ఒకరి మృతిచెందినట్లు తాడ్వాయి ఎస్సై మురళి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన బిర్లా సిద్దయ్య (44) ఆర్థిక ఇబ్బందులతో తన సొంత చేనులో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. శనివారం ఇంటి నుంచి బయలుదేరి ఇంకా తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతకగా తాడ్వాయి గ్రామ శివారులోనే తన వ్యవసాయ చేనులో చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. కొత్త ఇల్లు కట్టుకోవడం, ప్లాట్ కొనడంతో అప్పు పెరిగి, ఆర్థిక ఇబ్బందులతో ఉరివేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతనికి భార్య లక్ష్మి, కుమారుడు, కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎల్లారెడ్డిలో కుక్కల బెడద


గ్రామంలో కుక్కల గుంపులు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 13(ఆంధ్రజ్యోతి): గతకొంతకాలంగా గ్రామాల్లో కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోతుందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మండలపరిధిలోని అనేక గ్రామాల్లో కుక్కల సంఖ్య పెరిగిపోతుందని ఆయాగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గుంపులు గుంపులుగా వీధుల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా క్కలు దాడులకు ఎగబడుతున్నాయి. ఆదివారం మధ్యాహ్నం ఎల్లారెడ్డి మండలపరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన అందిగల్ల కాశీ రాం అనేవ్యక్తిని ఊరు సమీపంలో ఉన్న పొలంలో పనిచేస్తుండగా కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన స్థానికుల లో మరింత ఆందోళన కలిగిస్తుంది. కాశీరాం పొలంలో పనిచేస్తుండగా ఒక్కసారిగా అతనిపై దాడికి దిగింది. వెంటనే అతడిని ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. చుట్టుపక్క గ్రామాలైనా మల్కాపూర్, మత్తమాల, జంగమయ్యపల్లి, బ్రహ్మణపల్లి, శివనూర్ గ్రామాలలో క్కుల సంఖ్య విపరీతంగా ఉందని ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే పిల్లల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో వీధుల్లో గుంపులగుంపులుగా కుక్కలు స్వైరవిహారం చేస్తూ స్థానికుల్లో భయాన్ని రేకెత్తిస్తున్నాయి. ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో కుక్కకాటుకు గురై అనేకమంది చికిత్స తీసుకున్నట్లు ప్రభుత్వ ఆసుపత్రిలో పదుల సంఖ్యలో కేసులు నమోదైనప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల బెడద అరికట్టడానికి నామమాత్రంగా కాకుండా ప్రభుత్వం ప్రతిష్ఠమైన చర్యలు చేపట్టాలని కుక్కల బెడదను నివారించాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కుక్కల బెడద ఎక్కువైంది

- పద్మారావు, రుద్రారం గ్రామస్థుడు



మాగ్రామంలో ఇటీవల కుక్కల బెడద ఎక్కువైంది. విపరీతంగా కుక్కల సంఖ్య పెరిగిపోతుంది. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరిపై దాడి చేస్తున్నాయి. పాఠశాలలకు వెళ్లే పిల్లలు ఇంటికి వచ్చేవరకు ఆందోళన చెందాల్సి వస్తుంది. వాహనాలపై వెళ్లే వారిని సైతం వెంబడిస్తున్నాయి. ప్రభుత్వం కుక్కల నివారణకు చర్యలు తీసుకుని రక్షించాలని కోరుతున్నాం.


మద్నూర్ శివారులోని సోయా పంటలో జింకల సంచారం

పంటలను నష్టపరుస్తున్న జింకలు

● ఆందోళనలో రైతులు

మద్నూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టంతో పాటు ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న మొలకలను జింకలు తిని వేయడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో ఎటువంటి నీటి వనరులు లేకపోవడంతో రైతులు వర్షాధారంపై ఆధారపడి పంట పండిస్తున్నారు. వర్షం అధికమైన అత్యల్పమైన రైతన్నలు నష్టపోతున్నారు. ఇటీవల మండలంలో సోయా, పత్తి ,పెసర, మినుము, కంది పంటలు ఈపాటికి తమ భూముల్లో సాగు చేశారు. విత్తులు మొలకెత్తుతున్న ఈ సమయంలో వన్య ప్రాణులైన జింకలు, మొక్కలను తిని వేయడంతో పాటు పంటల్లో గంతులేయడంతో మొక్కలు నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వేసిన సోయా, పెసర, మినుము తదితర పంటల మొక్కలు పెరుగుతున్న సమయంలో జింకలు గుంపులు, గుంపులుగా వచ్చి లేత మొక్కలను తినివేస్తున్నాయని, జింకలు గుంపులు గుంపులుగా రావడంతో వాటి కాళ్ల కింద మొక్కలు నలిగి పోతున్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వన్యప్రాణులను చంపరాదని చెప్పడంతో వాటి జోలికి పోవడం లేదని పంటలు నష్టపరుస్తుండడంతో పంట భూముల వద్ద కాపలా కాయాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఉమ్మడి మద్నూర్ మండలంలో సోయా 35వేల ఎకరాలు, కందులు 5,200 ఎకరాలు, మినుములు 1550 ఎకరాలు, పెసర్లు 1250 ఎకరాలు, వరి 6,200 ఎకరాలు, పత్తి నాలుగు వేల ఎకరాలలో రైతులు సాగు చేశారు. ఎన్నో ఆశలతో పంటలు సాగు చేసిన రైతులు జింకలు నష్టపరుస్తుండడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో తాము జింకల వల్ల నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

25 దేశాల నాణేలు, స్టాంపులు
సేకరించిన హెడ్ కానిస్టేబుల్


దేశాల నాణేలు , స్టాంపులు

డిచ్‌పల్లి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి 7వ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గుట్ట గంగాధర్ దంపతులు 23 ఏళ్లుగా 25 దేశాల నాణేలు, కరెన్సీ సేకరించడం ఆ దంపతులకు వెన్నతో పెట్టిన విద్య. 7వ పోలీస్ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న గంగాధర్, తన సతీమణి త్రివేణి 1,2,3,5,10,25 పైసల నాణేలతో పాటు భారత దేశం లోని 7ఖండాలు 25దేశాల స్టాంపులు సేక రించినట్లు విలేకర్లతో ఆ దంపతులు ఆదివారం తెలిపారు. 2023 సంవత్సరం నుంచి ఈ నాణేల, స్టాంపుల సేకరణ చేపట్టిన్నట్లు వారు తెలిపారు. సేకరించిన నాణేలలో కాకతీయ, నిజాం కాలం నాటి 1939 సంవత్సరం నుంచి రూపాయలు కరెన్సీ కూడా వారు సేకరించారు. ఇందులో భారత దేశం, దుబాయి, కువాయిట్, అమెరిక, మలేషి యా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్, జోర్డన్, టర్కి, ఇటలీ, పోలాండ్, ఫిలిప్పిన్స్, దక్షిణ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, ఖతర్, బెహరన్, సౌది అరేబియ, దేశాలు ఉన్నాయి. సేకరించిన స్టాంపులలో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, అమెరికా, దుబాయి, సైది అరేబియా, టర్కీ, సింగపూర్ ఈజిప్ట్, ఫిలిపిన్స్, ఇటలీ, ఇండియ, దేశాల స్టాంపులు సేకరించడం జరిగిందన్నారు. ఈ సేకరణ కోసం చాలా మందిని కలవడం జరిగిందని, వారు పేర్కొన్నారు. 25ఏళ్లుగా గంగాధర్ మామా, దుబాయిలో బతుకుదేరువు కు వెళ్లడం వల్ల తాము నాణేలు స్టాంపులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నమన్నారు. ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ సతీమణి త్రివేణి రేపటి తరానికి నాణేలు, స్టాంపులు తెలువలని చెప్పేందుకు ఈ కార్యక్రమానికి స్వీకారం చుట్టమన్నారు. నేటి బాలలకు గత జ్ఞాప కాలైన అణ, పణ, రూపాయి, వాటి విలువ తెలుపేందుకు కాకతీయ, ని జాం నాటి నాణేలు సేకరించమన్నారు. విధు నిర్వహనసే కర్తవ్యంగా పని చేస్తున్న గంగాధర్ దంపతులు పూర్వ చరిత్రని ప్రజలకు తేలియజేసేందుకు ఈ సేకరణ కార్యక్రమం చేపట్టిన్నట్లు తెలిపారు.




గంగాధర్ దంపతులు


మొక్కలలో కలుపు తీస్తున్న ఉపాధ్యాయుడు అక్బర్


మొక్కలకు నీళ్లు పడుతున్న ఉపాధ్యాయుడు నర్సయ్య


పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహం వద్ద అలంకరణ మొక్కలు

ప్రకృతి ప్రేమికులు.. పర్యావరణ పరిరక్షకులు

● అంబం(ఆర్) పాఠశాలలో ప్రాంగణమంతా పచ్చదనమే

● పూల మొక్కలు, పెరటి తోట సాగుపై ప్రత్యేక దృష్టి

రుద్రూరు, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులంటే పాఠశాలకు వచ్చామా.. విద్యార్థులకు పాఠాలు చెప్పామా.. సాయంత్రం ఇంటికి వెళ్లామా.. అన్నట్లు ఉంటారు. కాని రుద్రూరు మండలంలోని అంబం(ఆర్) ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంటారు. విద్యార్థులకు చదువు నేర్పడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణ చెప్పడమే కాదు స్వయం చేసి చూపుతూ విద్యార్థులు ఆచరించేలా చేస్తున్నారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేశారు. పాఠశాల ఆవరణ పచ్చని చెట్లు, పూల మొక్కలతో ఉద్యాన వనాన్ని తలపిస్తోంది. అంతే కాకుండా పెరటి తోట సాగుతో పలు రకాల కూరగాయలు, ఆకు కూరలు పండిస్తున్నారు. పండించిన కూరగాయలను, ఆకు కూరలను విద్యార్థులకు ప్రతి రోజు అందించే మధ్యాహ్న భోజనంలో చేరుస్తున్నారు. పర్యావరణంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్నారు.

● ఉద్యాన వనాన్ని తలపిస్తున్న పాఠశాల ప్రాంగణం

అంబం(ఆర్) ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం ఉద్యాన వనాన్ని తలపిస్తుంది. పాఠశాల ప్రాంగణంలో పలు రకాల పూల మొక్కలు చూసే వారికి ఆకట్టుకుంటున్నారు. ఎటూ చూసిన పచ్చదనమే కనిపిస్తోంది. దీంతో విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణ అంశాలను ఉపాధ్యాయుల నుంచి నేర్చుకుంటున్నారు. పూల మొక్కలు, ఇతర మొక్కలతో పాటు కూరగాయలు మంచిగా పండేందుకు ఉపాధ్యాయులే సొంత డబ్బులతో మందులను వేయిస్తున్నారు. పెరటి తోట సాగుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

● తాజా కూరగాయలతో మధ్యాహ్న భోజనం

పాఠశాల ప్రాంగణంలో సాగు చేస్తున్న పెరటి తోటలోని తాజా కూరగాయలతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. ఎలాంటి రసాయనాలు లేని పచ్చని ఆకు కూరలు, కూరగాయలు విద్యార్థులకు భోజనంలో పెడుతున్నారు. దీంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చదువుపై శ్రద్ధ చూపుతున్నారని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఏ పాఠశాలలో లేని విధంగా ఉద్యాన వనం, పెరటి తోట సాగు చేపడుతున్న ఉపాధ్యాయులను గ్రామస్థులు అభినందిస్తున్నారు. ప్రతి పాఠశాలలో ఈ విధానాన్ని తీసుకువస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

● ఉపాధ్యాయుల సహకారంతోనే..

పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మనోజ్

పాఠశాలలో ఉన్న ప్రతి ఒక్క ఉపాధ్యాయుడి సహకారంతోనే పాఠశాలలో అన్ని రకాల మొక్కలను, ఆకు కూరలను పెంచుతున్నాం. అవకాశం ఉన్నప్పుడు మేము అందరం కలిసి రకరకాల పూల మొక్కలు, అలంకరణ మొక్కలను తీసుకొచ్చి పెంచుతున్నాం.

టీయూ స్నాతకోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

● అంతర్గత రోడ్లు, స్టేజీని ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు


టీయూ స్నాతకోత్సవం ఏర్పాట్లు


స్వాగత తోరణం చుట్టూ వర్సిటీ పేర్ల గల బోర్డులు ఏర్పాటు


అంతర్గత రోడ్లు

డిచ్‌పల్లి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవం ఈ నెల 16న జరగ నుండటంతో వీసీ ప్రొ.యాదగిరి రావు రిజిస్ట్రార్ యాదగిరిలు ఏర్పాట్లు చేయిస్తు న్నారు. వర్సిటీ ఏర్పాటు అనంతరం జరిగే 2వ కాన్వకేషన్ కావున ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వస్తున్నడటంతో ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. గుంతలమయమైన రోడ్లను మరమ్మతులు చేస్తున్నారు. స్వాగత తోరణం నూతన రంగులతో ఏర్పాటు చేయడంతో పాటు ఇరువైపులా తెలంగాణ వర్సిటీ బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. అధునాతన విద్యుత్ దీపాలను అమర్చుతున్నారు. గ్రౌండ్‌లో బంగారు పతకాలు, డాక్టరేట్‌లు అంద జేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రౌండ్‌లో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు తొలగిస్తూ ట్రాక్టర్ సహాయంతో చదును చేస్తున్నారు. క్రేన్ సహాయంతో స్టేజీ ఏర్పాటు చేస్తున్నారు. మైకు సెట్లు ఏర్పాటు చేస్తున్నారు. కుర్చీలను ఏర్పాట్లు చేస్తున్నారు. నూతనంగా రోడ్లకు ఇరువైపులా సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కాన్వకేషన్ విజయవంతం చేసేందుకు వర్సిటీలోని కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పజెప్పడంతో సెలవు రోజులో కూడా వారు విధులకు హాజరయ్యారు.


పిచ్చిమొక్కలు తొలగిస్తున్న దృశ్యం

నామ రూపాలు లేకుండా పోయిన సీఎం ప్రారంభించిన శిలాఫలకం

● తెలంగాణ యూనివర్సిటీ శిలాఫలకం ప్రారంభించిన అప్పటి సీఎం వైఎస్సార్ ● పట్టించుకోని వర్సిటీ ఉన్నతాధికారులు

● స్నాతకోత్సవంలో పునరుద్ధరించాలని విద్యార్థుల డిమాండ్

డిచ్‌పల్లి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ ప్రారంభ సమయంలో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన శిలఫలకం శిథిల వస్థకు చేరి పూర్తిగా నామరూపాలు లేకుండా పోయింది. నాగపూర్ గేటు వద్ద పూర్తి పిచ్చి మొక్కలు, చెట్ల పోదల్లో శిలఫలకం పడివుంది. ఈ నెల 16 న వర్సిటీ స్నాతకోత్సవం జరగనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి గవర్నర్, వర్సిటీ చాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ రానున్నారు. ఆ లోపు అయిన నామ రూపాలు లేకుండా పోయిన శిలఫలకం ను పునరుద్ధరణ చేసి వర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థులు కోరుతున్నారు.


వర్షపు నీటికి చెరువుల మారిన కాలనీ రోడ్డు

చెరువులుగా మారిన కాలనీ రోడ్డు

పెర్కిట్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షానికే చెరువులా మారి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుఆన్నరు. ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లిలో గల గంగా హస్పిటల్ వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షానికి నీరు నిలిచిపోయి చెరువుల ఏర్పడుతుంది. ఈ కాలనీ గుండ గంగా హా స్పిటల్, పెర్కిట్ వెళ్లడానికి వాహనదారులు ప్రత్యామ్నాయంగా ఈ రో డ్డును వినియోగిస్తున్నారు. ఈ సందర్భంగా తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నామని వాపోతున్నారు. మామిడిపిల్ల చౌరస్తా నుంచి పెర్కిట్ వెళ్లే మార్గము రద్దీగా తయారవుతుండటంతో ద్విచక్ర వాహనదారులు ఈ మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వర్షం కురిసిన ప్రతీసారి రోడ్డు చె రువుల తయారవడంతో ఈ దారి గుండా నడుచుకుంటూ వెళ్లే వారికి కూడా తీవర ఇబ్బందులకు గురవుతున్నారు. మెయిన్ రోడ్డు నుండి గం గా హాస్పిటల్ వెళ్లే దారి కూడా వర్షపు నీటితో గుంతలుగా ఏర్పడింది. వర్షం నీటితో రోడ్డు చెరువుల మారడంతో కాలనీలో నివాసం ఉంటున్న వారికి దోమల బెడద ఎక్కువై పోయింది. నీరు నిల్వ ఉండడంతో దుర్వాసనతో ఇబ్బందులకు గుర వుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధి కారులు స్పందించి నీరు నిల్ల ఉండ కుండా చర్యలు తీసు కోవాలని కాలనీ ప్ర జలు కోరుతు న్నారు.


గుంతలుగా మారిన కాలనీ రోడ్లు

నీరు నిలువ ఉండకుండా మొరం వేయించాలి

రాకేష్ , స్థానికుడు



వర్షం కురిసిన ప్రతీసారి కాలనీ రోడ్డు చెరువుల మారుతుంది. అదే విధంగా గంగా హాస్పిటల్‌కు వచ్చే దారిలో గుంతలు ఏర్పడి వాహనదారులకు, కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే అధికారులు స్పందించి మొరం వేయించి చదును చేయాలని వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.


పోచారం ప్రాజెక్టులో అడుగంటిన నీటిమట్టం


ప్రాజెక్టు ప్రధాన కాలువ గేట్ల వద్ద నీరు లేని దృశ్యం

అడుగంటిన పోచారం

● డెడ్ స్టోరేజీకి చేరిన నీటిమట్టం

● నెల రోజులు గడిచినా జాడ లేని వర్షాలు

● సాగుకు సిద్ధంగా ఉన్న రైతన్నలు

నాగిరెడ్డిపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి): నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు సాగు నీరందించే పోచారం ప్రాజెక్టులో నీరు అడుగంటి పోయింది. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులైనా అనుకూలమైన భారీ వర్గాలు కురియకపోవడంతో ప్రా జెక్టులోకి నీరు రాలేదు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటి మట్టం డెడ్ స్టోరేజీకి చేరింది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1.820 టీఎంసీలు కాగా, ప్రాజెక్టులో ప్రస్తుత నీటి మట్టం, 0.201కు చేరింది. దీంతో ప్రస్తుత ప్రాజెక్టు నీటిమట్టం డెడ్ స్టోరేజీకు చేరుకుంది. నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు వరప్రదాయిని అయిన పోచారం ప్రాజెక్టు ఈ రెండు మండలాలకు చెందిన అధికారిక లెక్కల ప్రకారం 10,500 ఎకరాల సాగు భూములకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీటిని అందిస్తోండగా, అనధికారికంగా రెండు మండలాలకు చెందిన సుమారు 17 వేల ఎకరాల సాగు భూములకు సాగు నీటిని అందిస్తోంది. ఇక రబీ సీజన్‌లో మాత్రం ఒక సంవత్సరం ఏ జోన్‌లోని నాగిరెడ్డిపేట మండలానికి, మరో సంవత్సరం బీ జోన్ లోని ఎల్లారెడ్డి మండలానికి పంటల సాగు కోసం సాగు నీటిని అందిస్తారు. గత సంవత్సరం వర్షాకాలంలో భారీగా వర్గాలు కురియడంతో పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టంతో నిండింది. దీంతో గత సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో రెండు పంటల సాగుకు నీరందించింది. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా భారీ వర్షాలు కురియక పోవడంతో ప్రాజెక్టు నీరు లేక వెలవెల బోతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సాగు కోసం రైతన్నలు తమ భూములను దుక్కి దున్నుకొని వరి నారు మళ్లువేసుకొని కావాల్సిన ఎరువులను కొనుగోలు చూసి సాగు కోసం సిద్ధంగా ఉన్నారు. వరుణ దేవుడు ఎప్పు డు కరుణిస్తాడో? వర్షాలు ఎప్పుడు కురుస్తాయో? అంటూ ప్రతిరోజు రై తన్నలు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.

● గత సంవత్సరం ఆలస్యమే..

సెప్టెంబరు 1న పొంగి పొర్లిన పోచారం

గత సంవత్సరం 2024 వర్షాకాలంలో సకాలంలో వర్షాలు కురువక పోవడంతో పోచారం ప్రాజెక్టు ఆలస్యంగా నిండింది. గత సంవత్సరం ఆగస్టు చివరి వారంలో భారీగా వర్షాలు కురువడంతో సెప్టెంబర్ 1న పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పొంగిపొర్లింది. గత సంవత్సరం ఆగస్టు 15 నాటికి ప్రాజెక్టులో 1.820 టీఎంసీల నీటికి గాను 1.142 టీఎంసీల నీరు నిల్వ ఉండడంతో ప్రాజెక్టు ఆయకట్టు భూములకు ఖరీఫ్ పంటల సాగు కోసం ఆగస్టు 15న ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ విడుదల చేశారు. పంటల సాగు కోసం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల జరుగుతుండగానే ఆగస్టు చివరి వారంలో భారీ వర్షాలు కురవడంతో సెప్టెంబర్ 1న పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నీటితో నిండి పొంగిపొర్లింది. ఇక 2023 సంవత్సరంలో మాత్రం జూలై 10న పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టంతో నిండి పొంగి పొర్లింది. అప్పట్లో వర్షాకాలం ప్రారంభం నుంచే వర్గాలు ఎడతెరిపి లేకుండా భారీగా కురియడంతో ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా వచ్చి చేరడంతో జూలై 10న ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండింది.

● వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు

ప్రస్తుత ఖరీఫ్‌లో పంటల సాగు కోసం వరి నాట్లు వేసుకోవడానికి పోచారం ప్రాజెక్టు ఆయకట్టు రైతులు వర్షాల కోసం నిత్యం ఎదురు చూస్తున్నారు. నాగిరెడ్డిపేట, ఎల్లా రెడ్డి మండలాలకు చెందిన సుమారు 17 వేల ఆయకట్టు భూముల రైతు లు దుక్కి దున్ని, వరి నారుమళ్లను వేసుకొని పంట సాగు కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ రెండు మండలాల్లో బోరు బావుల కింద మాత్రమే ప్రస్తుతం రైతులు వరి నాట్లు వేస్తుండగా పోచారం ఆయకట్లు కింది రైతులు మాత్రం వర్షాల కోసం నిత్యం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు.

గోదాంలో లక్కపురుగులతో ప్రజలకు ఇబ్బందులు

సదాశివనగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని గోదాంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు గ్రామంలో లక్క పురుగులు మనుషులపై వాలుతూ ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్నాయి. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆదివారం రాత్రి గోదాం వద్దకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. గోదాం నిర్వహాకుడు వచ్చిసమస్యని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గోదాం నిర్వాహకుడు రాకపోవడంతో గేట్‌కు తాళం వేశారు.

సీఐగా తిరుపయ్య బాధ్యతల స్వీకరణ

బాన్సువాడ రూరల్, జూలై 13(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ రూరల్ సీఐగా తిరుపయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సీఐగా పనిచేసిన రాజేష్ డిఐజీ ఆఫీస్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో కామారెడ్డి ఎస్పీ సీఐగా పనిచేసిన తిరుపయ్య బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరు తమతో సహాకరించాలని కోరారు. కాగా బాధ్యతలు స్వీకరించిన సీఐ తిరుపయ్యకు సీఐ, ఎస్సై కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పేకాడుతూ పట్టుబడిన వ్యక్తులు అరెస్ట్

ఎల్లారెడ్డి రూరల్, జూలై 13(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని రుద్రారం గ్రామశివారులో ఆదివారం సాయంత్రం 6:30లకు నలుగురు పేకాట ఆడుతూ పట్టుబడ్డారని ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తెలిపారు. ఈ ఘటనలో పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్‌లు, రూ.4500లు లభ్యమయ్యాయని అన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని పేకాట రాయుళ్లపై చట్టప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

లంబాడా హక్కుల పోరాట సమితి కార్యవర్గం

సదాశివనగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ మండల లంబాడా హక్కుల పోరాట సమితి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గణేష్‌నాయక్ తెలిపారు. మండల అధ్యక్షుడిగా మాలోత్ పీర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ అనీల్ నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా పీర్ సింగ్ మాట్లాడుతూ గతంలో లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంల ఓఅనేక పోరాటాలు చేయడం జరిగిందని, తద్వారా తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పడినట్లు తెలిపారు. కార్యక్రమంలో లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా, మండల ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్సవాల్లో భాగస్వామ్యులవ్వాలి

రాజంపేట, జూలై 13(ఆంధ్రజ్యోతి): శతజయంతి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అందరూ భాగస్వామ్యులు కావాలని దోమకొండ కార్యవాహకులు మోహన్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ విజయదశమి 1925 సంవత్సరంలో శతజయంతి ఉత్సవాలకు ముందుగా జరుపబడే గురుపూజ ఉత్సవానికి పెద్దఎత్తున స్వయం సేవకులు పాల్గొనాలని తెలిపారు.ఈ సమావేశంలో పిట్ల శ్రీను, రాము, ప్రవీణ్, లక్ష్మన్, అవినాష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రామాలయానికి దాతల విరాళాలు

బీర్కూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలోని శ్రీరామాలయానికి ఆదివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గంట సాంబశివ రావు - సుష్మ దంపతులు రూ.10,101, బోగపల్లి హరినాథం - నాగరత్నం దంపతులు రూ.10 వేలు ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు. అనంతరం దాతలను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

రామారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆరోగ్యం పట్ల ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో నాగేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వేడి పదార్థాలను తీసుకోవడం శుభ్రపరిచిన గోరు వెచ్చని నీటిని తాగడం మంచిదన్నారు. ఈ సీజన్‌లో అందరూ మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రభలే ఆస్కారం ఉన్నందన వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై పలు సలహాలు, సూచనలు చేశారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ఎల్లారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9 తరగతులలో ఒక్కొక్కటి చొప్పున నాలుగు బీసీ కేటగిరి నాన్ మైనారిటీ సీట్లు ఖాళీగా ఉన్నాయని పాఠశాల ప్రిన్సిపాల్ రఫాక్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా 9వ తరగతిలో రెండు సీట్లు ఎస్సీ ఓసీ కేటగిరి సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హత గల విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మొదట వచ్చినవారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు వివరాల కొరకు 7331170815, 7396890255 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మెల్యేకు ఉస్మానియా మసీద్ కమిటీ వినతిపత్రం

ఎల్లారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మసీద్ ఉస్మానియా కమిటీ తరఫున స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి వినతిపత్రం అందజేశారు. మసీదు అభివృద్ధిలో భాగంగా ఇమామ్, మౌజన్ క్వార్టర్స్‌తో పాటు కమిటీ హాల్, సీసీ రోడ్డుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మసీద్ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఇమామ్ సయ్యద్ ఖలీల్ ఖాద్రి, కమిటీ అధ్యక్షుడు షేక్ జలల్, ఉపాధ్యక్షుడు మహ్మద్ ముక్రం, సెక్రటరీ షేక్ షేకావత్ అలి, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ అజార్ ఖాద్రి, మహమ్మద్ జావిద్, కోశాధికారి సయ్యద్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన టీడీపీ నాయకులు

లింగంపేట, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భీంరావు, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిశీలకుడు కమ్మరి రాజులు నూతనంగా వచ్చిన ఎస్సై ప్రదీప్ కుమార్‌ను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్‌శర్మ, నాన్యానాయక్, సాయిలు ఉన్నారు.

ఎస్సైకు సన్మానం

సదాశివనగర్, జూలై 13(ఆంధ్రజ్యోతి): సదాశివనగర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పుష్పరాజ్‌ను సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బాంబోతుల లింగాగౌడ్ ఆదివారం సన్మానించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమకు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో పూర్తిగా సహాకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌క మిటీ చైర్మన్ సంగ్యానాయక్, మద్దెల బాగయ్య, యువజన నాయకుడు సంపత్‌గౌడ్, కవిన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు



గ్రామదేవతలకు బోనాలు తీస్తున్న మహిళలు



దోమకొండ చాముండేశ్వరీ ఆలయంలో పూజలు

రాజంపేటలో రాజంపేట, జూలై 13(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని న్యూబీసీ కాలనీలో ఆదివారం మైసమ్మకు,ఎల్లమ్మకు బోనాలు తీశారు. ప్రతి సంవత్సరం ఆషాడమాసంలో నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా ఈ సంబరాలు జరుపుకున్నామని తెలిపారు. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి అమ్మవార్లకు బోనాలు సమర్పించి నైవేద్యాన్ని సమర్పించారు. చిన్నపెద్ద తేడా లేకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పిల్లపాపలు ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలు సంవృద్దిగా పండాలని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యాదయ్య, లక్ష్మీ, రాజనర్సింలు, నారాయణ, సాయిలు,నర్సింలు,సాగర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని ఉత్తునూరు గ్రామంలోని బంగారు మైసమ్మకు బోనాల ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతిఇంటి నుండి బోనాన్ని ముస్తాబు చేసుకుని డప్పువాయిద్యాలతో డిజే పాటలతో అమ్మఆరి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని బంగారు మైసమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో అమ్మవారి కృపాకటాక్షాల వల్ల ఎలాంటి అవరోదాలు లేకుండా ప్రజలంతా ఆరోగ్యకంగా ఉంటూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రతి సంవత్సరం ఈ పండుగను నిర్వహిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ అధ్యక్షులు గుడ్ల శ్రీకాంత్, సోసైటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్లె నరేందర్, మాజీ సర్పంచ్‌లు మోతె సాయవ్వ, రాములు, చంద్రాగౌడ్, మాజీ ఎంపీటీసీ రామచంద్రా రావు, మాజీ ఉపసర్పంచ్ శివపాటిల్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్రావ్ పాల్గొన్నారు.

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలోని చాముండేశ్వరీ ఆలయంలో ఆదివారం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ ప్రత్యేక పూజలు నిర్వమించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంట పల్లిజల్లలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. అంతకుముందు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు షబ్బీర్‌అలీని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అమ్మవారికి మహిళలు పెద్దఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎస్సైలు స్రవంతి, ఆంజనేయులు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

భిక్కనూరు : తెలంగాణలో బోనాల పండుగకు చాలా చరిత్ర ఉందని, ఈ సంప్రదాయ పండుగకు హాజరుకావడం అదృష్టంగా బావిస్తున్నానని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలంలోని భాగిర్తిపల్లి గ్రామంలో అషాఢ మాసంలో బాగంగా ముత్యాలమ్మ బోనాల పండుగకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్‌అలీ మాట్లాడుతూ గ్రామంలోని ముత్యాలమ్మ ఎంతో మహిమ కలిగి అమ్మవారని, ఈ అమ్మవారిని కోరిన కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి తన శాయశక్తుల కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు షబ్బీర్‌అలీని గ్రామస్థులు సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

బీర్కూర్ : ఆషాఢ మాసం సందర్భంగా గ్రామ గ్రామాన ప్రజలు గ్రామ దేవతలకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం బీర్కూర్, బరంగ్ ఏడ్గీ గ్రామాలలో స్థానిక ప్రజలు బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. బీర్కూర్ మండల కేంద్రంలోని కొఠారి మైసమ్మకు స్థానిక ప్రజలు బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే పస్క రాజుల పండగ జరుపుకున్నారు. పస్క రాజులకు మేకలను బలిచ్చి పండగ జరుపుకున్నారు. అలాగే బరంగ్ ఏడ్గీ లో పోచమ్మ అమ్మ వారికి బోనాలు సమర్పించారు. డప్పు వాయిద్యాల మధ్య బోనాలు తలపై పెట్టుకొని గ్రామ దేవతల వద్దకు తరలి వెళ్ళారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రతి ఏటా పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామపెద్దలు తెలిపారు.

బాన్సువాడటౌన్ : సల్లంగ సూడమ్మ ఓ కనకదుర్గమ్మ అంటూ ఆదివారం బాన్సువాడ భక్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఇంటి నుండి మహిళలు పెద్ద సంఖ్యలో నెత్తిన బోనమెత్తుకుని అమ్మవారి పాటలపై స్టెప్పులేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. డీజేలతో , అమ్మవారి పాటలతో పట్టణమంతా భక్తి పారవశ్యంతో మారుమోగిపోయింది. సంగమేశ్వర కాలనీలో గల శ్రీ కనకదుర్గా మాత ఆలయానికి చేరుకుని బోనాలను అమ్మవారికి సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యయవసాయశాఖ సలహాదారు , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని , బోనమెత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. మాజీ డీసీసీబీ చైర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి , పోచారం సురేందర్‌రెడ్డిలు పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ , ఏనుగు రవీందర్‌రెడ్డి , బీజేపీ నాయకులు శ్రీనివాస్‌గార్గేలు పాల్గొని కనకదుర్గామాతకు పూజలు నిర్వహించారు.

మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రంలో ఆదివారం గ్రామంలోని ఆయా కుల సంఘాల ఆధ్వర్యంలో బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ, లక్ష్మమ్మ, బారడీ పోచమ్మ కాళికా దేవి, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఆలయాలలో బోనాలను సమర్పించారు. మండల బోనాల పండుగ సందర్భంగా భాజభజంత్రీలతో డప్పు వాయిద్యాలతో మారుమోగింది.

నసురుల్లాబాద్ : నస్రులాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గ్రామస్తులు ఊరేగింపుగా బయలుదేరి బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు.

ఎల్లారెడ్డి : పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో ఆదివారం రేణుక ఎల్లమ్మకు 18వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి సాయంత్రం అమ్మవారికి బోనాలు సమర్పించారు ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా బోనాల ఊరేగింపు ఉంటుందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ముక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నాయకులు నునుగొండ శ్రీనివాస్, నరేష్, సాయిలు, పద్మారావు, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆరవ వార్డు ఇందిరానగర్ కాలనీలో ఆదివారం జరిగిన రేణుక ఎల్లమ్మ 18వ వార్షికోత్సవ బోనాల వేడుకలలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ప్రధాన రహదారి నుండి ఆలయం వరకు ఎడ్ల బండిపై డీజే బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులతో కలిసి బోనం ఎత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు రైతుల సంక్షేమమే నా ఆకాంక్ష అని నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలు పండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎల్లారెడ్డి సిఎస్ఐ చర్చిలో క్రైస్తవులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. వాన మహోత్సవం సందర్భంగా చర్చి ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎల్లారెడ్డి పెద్ద చెరువు వద్ద నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, సత్యం, విద్యాసాగర్, సుజిత్ నునుగొండ శ్రీనివాస్, కాలనీ వాసులు రొడ్డ నరేష్, షేకవత్ అలీ, గఫర్, స్వరూప, పప్పు వెంకన్న , గోపి కృష్ణ, బెస్త మహేష్, దుర్గయ్య యేసు, రమేష్, పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా వన భోజనాలను వేడుకలను నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, మద్దికుంట, అన్నారం, పోసానిపేట్, గిద్ద, కన్నాపూర్, ఇసన్నపల్లి, ఉప్పల్వాయి తదితర గ్రామాల్లో వైభవంగా వనభోజనాలను ప్రజలు నిర్వహించారు. గ్రామదేవతలు ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ తదితర దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దోమకొండ : దోమకొండ మండలకేంద్రంలోని శ్రీ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దోమకొండకు చెందిన అందే సృజన రూ.5116లను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్దారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులను ఆలయ కమిటీ ప్రతినిధులు సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శ్రీకాంత్, పద్మశాలీ సంఘం జిల్లా మీడియా కోఆర్డినేటర్ అందే గణేష్ పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని ఉత్తునూరు గ్రామంలోని బంగారు మైసమ్మకు బోనాల ఉత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రతిఇంటి నుండి బోనాన్ని ముస్తాబు చేసుకుని డప్పువాయిద్యాలతో డిజే పాటలతో అమ్మఆరి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని బంగారు మైసమ్మకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను నిర్వహిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయల కమిటీ అధ్యక్షులు గుడ్ల శ్రీకాంత్, సోసైటీ చైర్మన్ ప్రభాకర్‌రావు, పాలకేంద్రం అధ్యక్షుడు దొడ్లె నరేందర్, మాజీ సర్పంచ్‌లు మోతె సాయవ్వ, రాములు, చంద్రాగౌడ్, మాజీ ఎంపీటీసీ రామచంద్రా రావు, మాజీ ఉపసర్పంచ్ శివపాటిల్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్రావ్ పాల్గొన్నారు.



బరంగేడ్గిలో...



బాన్సువాడలో బోనాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

51 ఏళ్లకు మళ్లీ కలుసుకున్న పూర్వ విద్యార్థులు



రోటరీక్లబ్‌లో కలుసుకున్న పూర్వవిద్యార్థులు

కామారెడ్డిటౌన్, జూలై 13(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో 51 ఏళ్ల కింద పదోతరగతి చదివిన 1973-74 పూర్వ విద్యార్థుల అపూర్వసమ్మెళనం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 51 ఏళ్ల కింద ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివిన తమలో కొందరం ఉద్యోగాలు చేసి రిటైర్‌మెంట్ అయ్యామని,మరికొందరు శేషజీవితాన్ని పిల్లలు, మనమళ్ల, మనవరాళ్లతో గడుపుతున్నామని వివరించారు. ఒకరికొక్కరు తమ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటూ గోల్డెన్ జూబ్లిలో కలవడం ఎంతో సంతోషం ఉందని తెలిపారు. ఆనాడు చదువులు నేర్పిన గురువులు ప్రస్తుతం లేకపోయిన వారు నేర్పిన సంస్కారం తమ పిల్లలకు అందించి వారిని ఉన్నతస్థాయిలో నిలబెట్టేందుకు ఉపయోగపడిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుసుమబాలకిషన్, వెంకటరాజయ్య, గోవింద్‌లాల్, దిగంబర్, చంద్రకాంత్, యాదరమణరావు, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

త్వరలో కొత్త రేషన్‌కార్డులు

(5వ పేజీ తరువాయి)

అందించనున్నారు. ప్రస్తుతం పాత రేషన్ కార్డుదారులకు ఇప్పటికే జూన్, జూలై, ఆగస్టు వరకు బియ్యం పంపిణీ పూర్తి చేశారు. కొత్తగా కార్డులు పొందిన వారికి కోటాను పెంచి బియ్యాన్ని అందించనున్నారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త కార్డులు అందజేస్తాం

● మల్లికార్జున్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి

రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారికి ప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డులను మంజూరు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారికంగా కొత్తకార్డుల పంపిణీ చేసిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా మంజూరైన కార్డులను లబ్ధిదారులకు అందిస్తాం. జిల్లాలో 15,868 కొత్త రేషన్‌కార్డులు మంజూరు అయ్యాయి. ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డుల్లో కొత్తగా నమోదైన వారు 52,236 మంది ఉన్నా రు.

బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసిన పోచారం



వసతిగృహంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న పోచారం

బాన్సువాడటౌన్ , జూలై 13 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన బాలికల వసతి గృహాన్ని ఆదివారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతులపై , భోజనం గురించి విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులున్నారు.

ఆహార పదార్థాల్లో నాణ్యత కరువు

(5వ పేజీ తరువాయి)

నిల్వ చేసిన మాంసంతో వంటకాలు

మిగిలిపోయిన మటన్, చికెన్, ఇతర తిను పదార్థాలను డీ ఫ్రిజ్‌లో నిల్వ చేస్తూ మరుసటిరోజు అమ్మకాలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రంగులను కలుపుతూ కేన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతకమైన రోగాలకు కారణమవుతున్నారు. కొంత మంది యజమానులు ట్రేడ్, ఫుడ్‌సేఫ్టీ లైసెన్స్ లేకుండానే హోటళ్లను యథేచ్ఛగా నడిపిస్తున్నారు. మరికొందరైతే మాంసం విక్రయాలు చేసే వారితో బేరం కుదుర్చుకుని రోగంతో చనిపోయిన, గాయాలపాలైన వాటిని సైతం తక్కువ ధరకు తీసుకువచ్చి వంటకాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లా అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టి ఎక్కడైన నిబంధనలు అతిక్రమించిన వారిని గుర్తిస్తే వారి వద్ద నుంచి ముడుపులు తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వ్యాపారులు తమకు నచ్చిన విధంగా చేస్తున్నారని వాదనలు లేకపోలేదు.

అధ్వానంగా శానిటేషన్

శుభ్రత విషయంలోనూ మాంసం విక్రయ కేంద్రాలు, హోటల్, రెస్టారెంట్లు, పాస్ట్‌ఫుడ్ సెంటర్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. టేబుళ్లను క్లీన్ చేసే సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్లేట్లు, గ్లాసులను రెండు బకెట్లలో ముంచేసి శుభ్రం చేయడంతోనే పనికానిచ్చేస్తున్నారు. పరిశుభ్రతపై అనేక హోటళ్లలో చిన్నపాటి గొడవలు జరుగుతునే ఉన్నాయి. గతంలో అధికారుల తనిఖీల్లో ఇవ్వన్నీ కనిపిస్తున్నా చర్యలు మాత్రం నామ మాత్రంగానే ఉన్నాయి. ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీల్లో అనేక సార్లు పట్టుబడినా ఇప్పటి వరకు చర్యలు తీసుకున్నది లేదు. శాంపిళ్ల సేకరణలో తప్పని తేలితే జరిమానా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని దుకాణ యజమానులను, వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేసి తిరిగి వారి వద్దే మామూళ్లను తీసుకుని చర్యలు తీసుకోకుండా నీరుగార్చే ప్రయత్నాలు చేసిన సంఘటనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జిల్లాలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడితే ఆయా తినుబండరాల కేంద్రాల్లో ఉన్న అధ్వానమైన శానిటేషన్ పరిస్థితులు బట్టబయలవుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

బీసీల రిజర్వేషన్లపై హర్షం

మద్నూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పరమేష్ పటేల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శివాజీ పటేల్ పాల్గొన్నారు.

'గురు స్థానం అత్యంత పవిత్రమైంది'

మద్నూర్, జూలై 13 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రుల తర్వాత గురువుకు స్థానాన్ని కల్పించడం జరిగిందని వారిని త్రిమూర్తుల స్వరూపంగా భావిస్తామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ విభాగ్ సహకార్యవాహ వెంకట్రావుజీ పేర్కొన్నారు. ఆదివారం మేనూర్‌లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజలు ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలి

● రామారెడ్డి ఎస్సై లావణ్య

రామారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు రామారెడ్డి ఎస్సై లావణ్య పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. రామారెడ్డి మండలం స్కూల్ తండా ప్రాంతంలో ఆవును పెద్దపులి శనివారం రాత్రి తినేసింది. ఆవుల మందలో వందపది ఆవులు ఉండగా అందులో ఒక ఆవును చంపేసి తీసేసింది. సంచరించిన ఆనవాళ్లు కనిపించాయి. విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు రాముడు ఎస్సై లావణ్య సంఘటన స్థలానికి చేరుకొని ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలించారు. ఒక ఆవును చంపిన తరువాత మిగిలిన అవశేషాలు, పంజా గుర్తులు తదితర ఆధారాలను పరిశీలించిన అటవీ శాఖ అధికారులు, పెద్దపులి ఉన్నట్టుగా ధృవీకరించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు, రామారెడ్డి ఎస్సై లావణ్య రామారెడ్డి మండల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని సూచించారు. దీంతో సిరికొండ, మాచారెడ్డి, ఇందల్వాయి, ధర్పల్లి అటవీ ప్రాంతాలకు అతి సమీపంగా వెళ్లడం జరిగిందని అటవీ శాఖ అధికారులు అడవిలో తిరుగుతూ పరిశీలించారు. దీంతో అటవీ శాఖ అధికారులు, రామారెడ్డి ఎస్సై లావణ్య పోలీసులు సమీపంలో తిరిగి పరిశీలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



పల్లె ప్రకృతి వనము వద్ద పోలీసులు

రెడ్డిపేట తండా అటవీ ప్రాంతంలో ఆవుపై దాడి చేసిన పెద్దపులి

రామారెడ్డి, జూలై 13 (ఆంధ్రజ్యోతి): రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండా అటవీ ప్రాంతంలో పులి సంచారం కలకలం రేపుతోంది. గత కొద్ది రోజులుగా తండా శివారులో పులి సంచరిస్తున్నట్లుగా ప్రజలు చెబుతున్నారు. రెండురోజుల క్రితం ఓ ఆవుపై పులి దాడి చేసి చంపింది. తాజాగా ఆదివారం మరోసారి ఓ ఆవుపై దాడికి యత్నించగా ఆవు తృటిలో తప్పించుకోగా ఆవు గొంతుపై తీవ్ర గాయమైంది. దాంతో స్కూల్ తండా, భట్టు తండా, జగదాంబ తండా ప్రజలు భయపడుతున్నారు.

చికెన్ ధరలు

రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190